నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి: 3 సంచిక: 260 ఆదివారం, 12 జనవరి, 2025 పేజీలు - 4 వెల : 3/-






## రూ.6,700 కోట్ల బకాయిల విడుదలకు సీఎం ఆమోదం

- సంక్రాంతి నేపథ్యంలో అత్యవసరంగా ఆర్థిక శాఖ సమీక్ష నిర్వహించిన చంద్రబాబు
- హుటాహుటీన అనంతపురం నుంచి విజయవాడ వచ్చిన ఆర్థికమంత్రి పయ్యావుల
- పెండింగ్ బిల్లుల స్టేటస్ ను సీఎంకు వివరించిన మంత్రి
- ఇబ్బందులు ఉన్నప్పటికీ బకాయిలు చెల్లింపునకే సీఎం నిర్ణయించారని వెల్లడి
- మంత్రి పయ్యావుల

## యూట్యూబ్ ప్రీమియంను ఉచితంగా అందిస్తున్న జియో

- బ్రాడ్ బ్యాండ్ ఇంటర్నెట్ యూజర్ల కోసం జియో బంపర్ ఆఫర్
- పోస్ట్ పెయిడ్ వినియోగదారులకు ఫ్రీగా యూట్యూబ్ ప్రీమియం సబ్ స్క్రిప్షన్
- 24 నెలల పాటు ఉచితం




ప్రతి సంవత్సరం సంక్రాంతి, దసరా పండుగలకు హైదరాబాద్ నగరం దాదాపు ఖాళీ అవుతుంది. పండుగ కోసం అందరూ సొంతూళ్లకు వెళతారు. సంక్రాంతికి హైదరాబాద్ నుంచి విజయవాడ వచ్చే రోడ్డు పూర్తిగా ట్రాఫిక్ జామ్ అవుతుంది. హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలతో ప్రతి సంవత్సరం విజయవాడలో ట్రాఫిక్ సమస్య ఇబ్బందికరంగా మారేది.

## సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్



- కైట్ అండ్ స్వీట్ ఫెస్ట్‌లో వివిధ రాష్ట్రాల వారు పాల్గొంటారన్న మంత్రి
- 50 దేశాలకు చెందిన 150 మంది ఫ్లయర్స్ కైట్ ఫెస్టివల్‌లో పాల్గొంటారన్న మంత్రి
- మూడ్రోజుల పాటు కైట్ ఫెస్టివల్ ఉంటుందన్న మంత్రి జూపల్లి.



## షమీ వచ్చేశాడు

- టీమిండియా–ఇంగ్లండ్ మధ్య 5 మ్యాచ్ ల టీ20 సిరీస్
- జనవరి 22 నుంచి సిరీస్
- సుదీర్ఘ విరామం తర్వాత జట్టులోకి షమీ పునరాగమనం
- 15 మందితో జట్టును ఎంపిక చేసిన సెలెక్టర్లు
- స్టార్ పేసర్ మహ్మద్ షమీ సుదీర్ఘ విరామం తర్వాత టీమిండియాలోకి పునరామగనం చేశాడు.
- ఇంగ్లండ్ తో ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్ కోసం నేడు భారత జట్టును ప్రకటించారు.

## తెలంగాణలో ఎప్పుడూ లేని విష సంస్కృతిని రేవంత్ రెడ్డి తీసుకొస్తున్నారు

- బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేశారని ఆగ్రహం
- ప్రశ్నిస్తే కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్ఎస్ నేతలపై దాడులు చేస్తున్నారని మండిపాటు
- బీఆర్ఎస్, బీజేపీ కార్యాలయాలపై దాడులు చేస్తున్నారన్న సుమన్



## ఉత్తర ప్రదేశ్ కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో కూలిన పైకప్పు

- కూలిన పైకప్పు కింద పలువురు కార్మికులు
- ఇప్పటి వరకు ఆరుగురిని కాపాడిన సిబ్బంది
- ప్రమాదంపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి



## బీర్ల ధర పెంపు కోసం యూబీఎల్ ఒత్తిడి



- ఎక్సైజ్ శాఖ అధికారులతో రేవంత్ రెడ్డి సమావేశం
- యూబీఎల్ బీర్ల ధరల పెంపు కోసం ఒత్తిడి చేసిందన్న అధికారులు
- కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదని రేవంత్ రెడ్డి స్పష్టీకరణ
- రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

## విద్యార్థులకు తీపి కబురు అందించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

- బకాయిలు చెల్లించాలని సీఎం చంద్రబాబు నిర్ణయం
- రూ. 6,700 బకాయిలు విడుదల చేస్తున్నామని వెల్లడి
- చంద్రబాబు నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- విద్యార్థులకు రూ. 788 కోట్ల బకాయిలు చెల్లింపు
- మంత్రి నారా లోకేశ్



# వెల్టూర్ గ్రామం లో స్వర్గీయ పబ్బతి నరసింహారెడ్డి స్మారక వెల్టూర్ ప్రేమియర్ లీగ్ 2025 ప్రారంభోత్సవం



సదాశిపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెల్టూరు గ్రామంలో స్వర్గీయ పబ్బతి నరసింహారెడ్డి స్మారిక వెల్టూరు ప్రేమియర్ లీగ్ 2025 ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు బి ఆర్ ఎస్ యువ నాయకులు చింత సాయినాథ్ . కార్యక్రమంలో పబ్బతి రత్నాకర్ రెడ్డిసదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, లక్ష్మారెడ్డి, తొంట యాదమ్మ- కిష్టయ్య, సలావుద్దీన్, చోటు, గడ్డమీది సత్యనారాయణ, తొంత రాజు, పాండు, శ్రీను, యాదయ్య, సురేశ్, వేణు, శ్రీకాంత్ పాటిల్, శ్రీకాంత్ గౌడ్, శేఖర్ గౌడ్, మాణిక్ రెడ్డి, తదితరులు మరియు టోర్నమెంట్ ఆర్గనైజర్స్ పాల్గొన్నారు.

# ఐ బి ఎస్ కాలేజీలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ డాక్టర్ సి రంగరాజన్

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ ఉద్యోగ ప్రొఫెషనల్స్ కోసం అభివృద్ధి అధ్యయనాలు మరియు ప్రజా విధానాల పీహెచ్‌డీ ప్రోగ్రామ్ ప్రారంభ వేడుక హైదరాబాద్‌లోని ఐసీఫ్ఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ క్యాంపస్‌లో ఐసీఫ్ఐ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ చాన్సలర్ మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ డా. సి రంగరాజన్ ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ డా. సమీర్ శర్మ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సంస్థ వైస్ చాన్సలర్ డా. ఎల్.ఎస్. గణేష్ అధ్యక్షత వహించారు. ఈ ప్రోగ్రామ్‌లో చేరిన పీహెచ్‌డీ స్కాలర్స్, ఇది ప్రొఫెషనల్స్ కోసం రూపొందించబడింది, ఈ వేడుకకు హాజరయ్యారు. స్కాలర్స్‌ను స్వాగతిస్తూ, డా. గణేష్, విద్యా పరిశోధన మరియు ప్రాజెక్ట్ ఆధారిత పరిశోధన మధ్య తేడా వల్ల ఉద్యోగ ప్రొఫెషనల్స్ కోసం పరిశోధనల ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. స్కూల్ డైరెక్టర్ డా. సి ఎస్ శైలజన్, కార్యక్రమం యొక్క ఫీచర్లను ప్రవేశపెట్టారు. డా. సి రంగరాజన్ క్యాంపస్‌లో జరుగుతున్న పరిశోధన అధ్యయనాల విధానాన్ని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా కొన్ని సంస్థలే డొమైన్ నాలెడ్జ్‌తో డేటా ఆధారిత విశ్లేషణాత్మక నైపుణ్యాలను సమ్మిళితం చేస్తున్నాయని ఆయన చెప్పారు. అభివృద్ధి అధ్యయనాల ప్రతి రంగంలో అప్‌డేట్ డొమైన్ నాలెడ్జ్‌ను అన్వయించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ప్రత్యేకంగా ఈ పీహెచ్‌డీ ప్రోగ్రామ్ యొక్క ప్రత్యేకమైన నిర్మాణాన్ని ఆయన హైలైట్ చేశారు. ఈ నేర్చుకోవడం మరియు ప్రాక్టీస్ రంగంలో జ్ఞానం వేగంగా పెరుగుతున్నందున, ఈ ప్రోగ్రామ్ యొక్క నిర్మాణాన్ని ఛాలెంజింగ్‌గా ఉంచాలని ఆయన చెప్పారు. అభివృద్ధి అధ్యయనాలు బహుళ శాస్త్ర విభాగాలు కలిగి ఉన్నాయని ఆయన చెప్పారు. ఇది ఆర్థిక శాస్త్రం, రాజకీయ శాస్త్రం మరియు గణాంకాలు వంటి ఇతర విభాగాలకు సంబంధించినది. ఆర్థిక శాస్త్రం సూత్రాల అన్వయంతో పొందిన ప్రయోజనాలు సమాజంలో ఎలా పంచుకుంటున్నాయో అర్థం చేసుకోవడానికి రాజకీయ శాస్త్రం ఉపయోగపడుతుంది. పాలనా విధానాల గురించి, డా. సి రంగరాజన్, అభివృద్ధి అధ్యయనాల కు అత్యంత దగ్గర సంబంధం ఉన్నట్లు పేర్కొన్నారు. విద్యా రంగంలోని ఒక ఉదాహరణను చూపిస్తూ, పాఠశాల తరగతుల్లో నేర్పిన విషయాలకంటే ముందుకెళ్లాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రజా విధానాలలో తన అనుభవం



మరియు ప్రావీణ్యంతో ఉన్న డా. మన్మోహన్ సింగ్‌తో తన అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన దూరదృష్టి మరియు ధైర్యాన్ని ప్రశంసించారు. తరువాత, డా. సమీర్ శర్మ, విద్యార్థులు ఉత్సాహంతో మరియు ఓపెన్ మైండ్‌తో ఈ ప్రోగ్రామ్‌ను అంగీకరించాలని కోరారు. సివిల్ సర్వెంట్‌గా ఉన్న సమయంలో పీహెచ్‌డీ స్కాలర్‌గా తన అనుభవాలను పంచుకున్నారు. మాజీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జె. మహేందర్ రెడ్డి, గత రెండు దశాబ్దాలుగా ఐసీఫ్ఐలో డాక్టరల్ స్టడీస్ ప్రత్యేకతలను వివరించారు. ఐసీఫ్ఐ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్ డా. తమ్మా కోటి రెడ్డి, ఈ ప్రోగ్రామ్ ప్రారంభానికి ఫ్యాకల్టీ మరియు అడ్మినిస్ట్రేషన్ చేసిన కష్టాన్ని గుర్తించి, కృతజ్ఞతలు తెలియజేశారు.

# దొంగల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రజలను సూచిస్తున్న చందానగర్ పోలీస్



శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ తేదీ: 11-01-2025 సంక్రాంతి పండుగ వేల ఇక్కడ నివసిస్తున్నట్టువంటి పొరుగూరు వారు తమ సొంత ఊర్లకు వెళ్తున్న సందర్భంగా ప్రజలు దొంగల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చందానగర్ పోలీస్ వారు ప్రజలను సూచిస్తున్నారు. సైబరాబాద్ కమిషనరేట్, మాదాపూర్ జోన్, చందానగర్ పోలీస్ వారు ప్రజలు అప్రమత్తంగా మరియు అవగాహనతో ఉండాలని చందానగర్ వాసులకు తెలియజేసేందుకు గుడ్ సిటిజన్ అవార్డు గ్రహీత శ్రీ దొంతి సత్యనారాయణ గౌడ్ మరియు ఆయన కుమారుడు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ దొంతి కార్తీక్ గౌడ్ల ఆధ్వర్యంలో ఆటోకు జాగ్రత్తలు కలిగినట్టువంటి ఫ్లెక్సిలను, సౌండ్బాక్స్‌ను వారి సొంత కర్చుతొ అమర్చి చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు నివాసం ఉంటున్న వీధుల్లో మరియు రద్దీ ప్రదేశాలలో ఆటోను డ్రైవరు సహాయంతో తిప్పించడం జరుగుతుంది, ఈ యొక్క కార్యక్రమాన్ని చందానగర్ పోలీస్ స్టేషన్ నందు సి.ఐ. పాలవెళ్ళి మరియు డి. ఐ. రవికుమార్ ఆదేశాల మేరకు ఎస్. ఐ. ఆంజనేయులు సమక్షంలో ఆటోను చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు నివాసం ఉంటున్న వీధుల్లో మరియు రద్దీ ప్రదేశాలలో ఆటోను తిప్పించడం కోసం పైన తెలిపిన పోలీసు వారు ఆటోను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో చందానగర్ ఎస్. ఐ. అంజినేయులు, క్రైమ్ జందార్లు శ్రీనివాస్ రెడ్డి, సాదిక్ అలీ, పద్మనాథంలతో పాటు గుడ్ సిటిజన్ అవార్డు గ్రహీత దొంతి సత్యనారాయణ గౌడ్ ఆయన కుమారుకు శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొంతి కార్తీక్ గౌడ్, ఆనంద్ గౌడ్, మరియు నరేష్ పాల్గొన్నారు.

# ఎస్సి సెల్ అధ్యక్షుడు కుండ భానుచందర్ ను సన్మానించిన మారేపల్లి సుధాకర్



మేడ్చల్ వాస్తవ తెలంగాణ గుండ్లపోచంపల్లి మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన కుండ భానుచందర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సుధాకర్, ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కష్టపడే వారికి అవకాశం కల్పిస్తుందని, ప్రతి ఒక్కరికి ఏదో ఒక రోజు తప్పకుండా అవకాశం వస్తుందని మారేపల్లి సుధాకర్ అన్నారు, భానుచందర్ ఎంతో కష్టపడి పార్టీలో అంచలంచలుగా ఎదుగుతున్నందుకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ లోని ప్రతి గ్రామాన్ని సందర్శించి ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకొని పరిష్కరించే విధంగా ముందుకు సాగాలని కూడా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షులు కుండ భానుచందర్ మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు అవకాశం కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం గారికి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పత్తి కుమార్ గారికి, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వజ్రేష్ యాదవ్ గారికి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి గారికి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారికి, మరియు గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్ గారికి, మరియు పార్టీ కార్యకర్తలకు నాయకులందరికీ నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కుండ భానుచందర్ తెలిపారు. తప్పకుండా ప్రతి గ్రామ గ్రామాన్నికి వెళ్లి ప్రతి ఒక్కరిని కలుసుకొని ఏదైనా సమస్యలు ఉంటే, పరిష్కరించే విధంగా కృషి చేస్తన్నానని కుండ భానుచందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ పథకాలను గుండ్లపోచంపల్లి మున్సిపల్ లో ప్రతి ఒక్కరికి వివరిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సుధాకర్, గుండె ఎల్లయ్య,నిరుడి వీరేష్ ముదిరాజ్,శ్రావణ్,జీవన్, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన శేరి మమతా సతీష్ రెడ్డి



కూకట్ పల్లీ జనవరి 11 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లీ కె పి హెచ్ బి కల్చరల్ స్పోర్ట్స్ అసోసియేషన్ పి జె ఆర్ జ్ఞాపకార్థం శనివారం శేరి మమత సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ కార్యక్రమము నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని వారి ఆలోచనలు అనుగుణంగా వివిధ రకాల ముగ్గులు వేశారు ముగ్గుల పోటీలో పాల్గొని గెలుపొందిన వారికి ఒకటి నుంచి ఆరు వరకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రేష్మ, లక్ష్మి, జోజమ్మ, మారుతి, తమ్మినేని ప్రవీణ్ కుమార్, సంజీవరావు, రాజేష్ గౌడ్, ఫణింద్ర కుమార్, పిడికిటి గోపాల్ చౌదరి,రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్టులకు ఉచిత గుండె వైద్య పరీక్షలు

సద్వినియోగం చేసుకోవాలి

**-: టి యు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు**



కూకట్ పల్లీ జనవరి 11(వాస్తవ తెలంగాణ ) జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు ఓ ప్రకటనలో తెలిపారు. కూకట్ పల్లీ లోని బండారు అస్పత్రి ఆధ్వర్యంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుశ్రుత్ పర్యవేక్షణలో వైద్య శిబిరం జరుగుతుందన్నారు. ప్రస్తుత రోజుల్లో చాలామంది జర్నలిస్టు వృత్తిపరమైన ఒత్తిడిలకు లోనై గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత గుండె సంబంధిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉచితంగా ఈసీజీ, 2డి ఈకో, ఆర్ బి సి లతోపాటు అవసరమైన ఇతర వైద్య పరీక్షలను నిర్వహిస్తారని తెలిపారు. వివేకానంద నగర్ లోని బండారు ఆసుపత్రిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. జర్నలిస్టులు దీనిని సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలను చేయించుకోవాలని కోరారు.

# పల్లెబాట పట్టిన నగర వాసులు..

**- తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద తప్పని తిప్పలు**



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని అల్లాపూర్ వద్ద ఉన్న టోల్ ప్లాజాకు సంక్రాంతి తాకిడి ఒకసారి గా పెరిగిపోయింది.సంక్రాంతి సెలవులతో ప్రభుత్వ,ప్రైవేటు,ఉద్యోగులు,విద్యార్థులు కార్లలో,బస్సులలో కిక్కిరిసి ప్రయాణికులు హైదరాబాద్ నుండి నిజామాబాద్, మెదక్,కామారెడ్డి, ఆదిలాబాద్,నిర్మల్ జిల్లాలలోని స్వస్థలాలకు సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత గ్రామాలకు భారీ స్థాయిలో వెళుతున్నారు. అందువలన టోల్ ప్లాజా వద్ద భారీ స్థాయిలో వాహనాలు ట్రాఫిక్ జామ్ కలిగింది.మరో రెండు రోజుల్లో ఇంకా భారీ స్థాయిలో ట్రాఫిక్ జామ్ తిరగనున్నట్లు స్థానికులు తెలిపారు.దీంతో టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ పెరగడంతో టోల్ టాక్స్ భారీ స్థాయిలో రానున్నట్లు తెలుస్తోంది.

# కొండకల్ తండా గిరిజన రైతుల నిరాహార దీక్ష: భూముల కబ్జా, అక్రమాలపై పోరాటం...





శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: శంకర్పల్లి మండల పరిధిలోని కొండకల్ తండా గ్రామం గిరిజనులు, వారి పూర్వీకుల భూములను ఆక్రమించి, అన్యాయంగా కబ్జా చేస్తున్నారని ఆరోపిస్తూ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ ఘటన నందు, గిరిజనులు గత ఏడు తరాలుగా పంటలు పండించి, జీవనం కొనసాగిస్తున్నారు. అయితే, అపర్ణ ఉదయ్ కుమార్ రెడ్డి, ఎస్.ఎస్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, గ్రీన్ మార్క్ కళ్యాణ్ రెడ్డి, అరబిందో ఫార్మా నిత్య నంద రెడ్డి కలిసి 80 ఎకరాల భూమిని అతి చురుకుగా కబ్జా చేసినట్లు తెలుస్తోంది. గిరిజనులు ఈ భూములపై తమ హక్కులను నిలబెట్టుకోవడానికి పోరాటం చేస్తూ, దాడులకు, గుండాల దాడులకు గురవుతున్నట్లు తెలిపారు.భూములు ఆపత్తిలో ఉన్నప్పటికీ, గిరిజనుల తరఫున పోరాటం చేయడానికి రంగారెడ్డి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు నరసింహ రెడ్డి, జిల్లా ఎస్టీ గిరిజన అధ్యక్షుడు, జిల్లా సీపీఐ పార్టీ అధ్యక్షులు పాల్గొని ఈ నిరాహార దీక్షలో పాల్గొన్నారు. గిరిజనుల భూముల కబ్జా సిగ్గు చేటు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "అటవీ ప్రాంతంలో జీవన విధానాన్ని కొనసాగిస్తున్న గిరిజన రైతుల భూములను కొందరు భూబకాసురులు కబ్జా చేసుకోవడం సిగ్గు చేటు" అని నిరసన వ్యక్తం చేశారు. ఈ అక్రమం సంగీతించే అధికారులు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్, పటాన్చెరు మండల తహశీల్దార్, స్థానిక పోలీస్ స్టేషన్లపై తీవ్ర విమర్శలు కూడా చేశారు.అందరినీ ఆక్రమణకు గురిచేస్తున్న విక్రమ్ రెడ్డి,ఇది మాత్రమే కాదు, 1985 లో తలారి ఎల్లయ్య (లేట్) కు కర్మఖండ చేసిన సుభద్ర బాయి దేశ్ముఖ్ అత్త వెంకటమ్మ యొక్క భూములు కూడా కబ్జా అయ్యాయి. 115 సర్వే నెంబర్‌లో ఉన్న 2 ఎకరాల భూమిని ఉచితంగా గిరిజన కుటుంబానికి ఇచ్చినా, విజయవంతంగా విక్రమ్ రెడ్డి అదే భూమిని బలవంతంగా ఆక్రమించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమం లో,జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సురేందర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, శంకర్ నాయక్, రవి నాయక్, గిరిజన సంఘాలు , గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులను ప్రాణంగా చూసుకుంటాం

**- డాక్టర్ శివకుమార్.**



వాస్తవ తెలంగాణ న్యూస్ : రవికుమార్ రిపోర్టర్ సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం పరిధిలోని ముది మాణిక్యం తండాలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్ పాడి పశువులకు చికిత్సలు నిర్వహించినారు గర్భకోసే చికిత్సలు చూడి పరీక్షలు లేగ దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగినది గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీ అర్జునయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లింగ నిర్ధారణ వీర్యం గురించి మరియు లేక దూడలకు నట్టల నివారణ మందులు ఎప్పుడెప్పుడు త్రాగించాలని పాల ఉత్పత్తి పెరగాలంటే పశు సంపద పెరగాలంటే లింగ నిర్ధారణ ఎదసూదులు తమరి పశువులకు వేయించుకున్నట్లయితే 95 శాతం ఆడ చూడలే పుడతాయని పశు సంపద పెరుగుతుందని ప్రతి రైతు కుటుంబంలో రెండు మూడు పాడి గేదలు ఉండాలని రాబోయే రోజుల్లో పాలకు చాలా డిమాండ్ ఉంటుందని మనిషి మనుగడ పశు సంపద మీద ఆధారపడవలసిన అవసరం వస్తుందని కుటుంబంలో చిన్న పిల్లలకు నాణ్యమైన పాలు తాగించాలని నేటి లేగ దూడలే రేపటి పాడిపశులవుతాయని గోపాల మిత్రుల యొక్క సేవలు వినియోగించుకోవాలని యద లక్షణాలు గుర్తించి సకాలంలో ఎద సూదులు వేయించుకోవాలని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో గోపాల మిత్రులు డి మానయ్య పాల్గొన్నారు

# పోగొట్టుకున్న 10 ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేసిన డీఎస్పీ వెంకట్ రెడ్డి

**- సీఐ రంగా కృష్ణ...**



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మండలంలో వివిధ ప్రదేశాల్లో పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను సిఈఐఆర్ అనే నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా 10 సెల్ ఫోన్ల ని ట్రాక్ చేసి పట్టుకొని తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, తూప్రాన్ సిఐ రంగా కృష్ణ చేతుల మీదుగా పదిమందికి సెల్ ఫోన్లను అందజేయడం జరిగిందని ఎస్ఐ శివానందం తెలిపారు.ఈ సందర్భంగా డీఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సెల్ఫోన్ లు పోగొట్టుకున్న వారు వీలైనంత త్వరలో సమాచారం పోలీసులకు అందించాలని లేదంటే మీయొక్క సెల్ ఫోన్ తో ఏవైనా అసాంఘిక కార్యక్రమాలకు వినియోగిస్తారని అందువల్ల మీరు ఇబ్బందుల గురికకూడదు అంటే ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకుంటే మీ యొక్క పరిధిలోని పోలీస్ స్టేషన్లో కేస్ నమోదు చేసుకోవాలని నూతనంగా వచ్చిన సిఈఐఆర్ నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఫోన్లు కనిపెట్టి పోగొట్టుకున్న వారికి అందజేస్తామని తెలిపారు,అనంతరం సెల్ ఫోన్ లు ట్రెస్ చేసి పట్టుకున్న కానిస్టేబుల్ లు దుర్గేష్, రాజు, సురేష్ లను ఈ సందర్భంగా వారికి అభినందించిన సిఐ రమ్యకృష్ణ, ఎస్సై శివానందం.



# జెఎన్‌టియు హాస్టల్స్‌లో ఆకస్మిక తనిఖీ చేసిన వి సి డా. వి. బాలకృష్ణారెడ్డి



కూకట్ పల్లీ జనవరి 11 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లీ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ లో శనివారం వైస్ ఛాన్సలర్ డా. వి. బాలకిష్టారెడ్డి, రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డా. జి.వి. నరసింహారెడ్డి యూనివర్సిటీ హాస్టల్స్‌పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మంజీర, కిన్నెర, కృష్ణ, గౌతమి బాయ్స్ హాస్టల్స్‌ను సందర్శించి విద్యార్థులతో కలసి భోజనం చేశారు.విద్యార్థుల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పర్యావరణాన్ని కాపాడుకోవాలనే సందేశాన్ని విద్యార్థులకు ఇచ్చారు. గౌతమి హాస్టల్ సెల్లార్‌ను వాహనాల పార్కింగ్ కోసం వినియోగించాలని విద్యార్థుల విజ్ఞప్తి చేశారు విద్యార్థుల అభ్యర్థన మేరకు తక్షణమే స్పందించిన అధికారులు, గౌతమి హాస్టల్ సెల్లార్‌ను వాహనాల పార్కింగ్‌గా వినియోగించుకోవడానికి ఆదేశాలు జారీ చేశారు.విద్యార్థులు యూనివర్సిటీతో సంబంధిత ఏవైనా సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, వాటికి తక్షణ పరిష్కారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వైస్ ఛాన్సలర్ తెలిపారు.

# అక్షర ది ప్లానెట్ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : భవిష్యత్తు తరాలకి మన సంప్రదాయాలు, కట్టుబాట్లు, పండుగలు గుర్తుండేలా అక్షర ది ప్లానెట్ స్కూల్ లో నిర్వహించిన సంక్రాంతి పండుగ ముగ్గుల కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లులు పాల్గొని రంగురంగుల ముగ్గులు పాఠశాల ప్రిన్సిపల్, మరియు ఏవో స్రవంతి సంతోషం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా తూప్రాన్ పట్టణంలోని అక్షర ది ప్లానెట్ స్కూల్లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలను శనివారం స్కూల్ లో ఎంతో ఘనంగా నిర్వహించారు, ఇందులో భాగంగా స్కూల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తల్లులు తమ పిల్లలతో కలిసి రంగురంగుల ముగ్గులు వేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా అక్షర ది ప్లానెట్ స్కూల్ యాజమాన్యం స్రవంతి మాట్లాడుతూ భవిష్యత్తు తరాలవారికి గుర్తుండేలా మన సాంప్రదాయాలు కట్టుబాట్లు, పండుగలు గుర్తుండేలా పిల్లలకు నేర్పించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు, విద్యార్థులు వేసిన ముగ్గులను వేసిన విద్యార్థులకు కూలి యాజమాన్యం బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు, పాల్గొన్నారు

# వండర్ కిడ్ ను అభినందించిన మాదిరి ప్రిథ్వీరాజ్..



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: వండర్ కిడ్ అరవిందను, ఆ చిన్నారి తల్లిదండ్రులను బీఆర్ఎస్ యువనాయకుడు, ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ అభినందించారు. నాలుగేళ్ల వయసున్న ఈ చిన్నారి తన ప్రతిభతో రికార్డులు సృష్టిస్తోంది. పటాన్ చెరు పట్టణం నందన్ ప్రైడ్ కాలనీకి చెందిన ఈ చిన్నారి అత్యంత వేగంగా ఒక్క నిమిషంలో 200 హులా హూప్ స్పిన్స్ (నడుము చుట్టూ రింగ్ ను తిప్పడం) పూర్తి చేసింది. వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అనే సంస్థ ఈ చిన్నారి ప్రతిభను గుర్తించి ఇటీవల అవార్డు అందించింది. ఈ విషయం తెలుసుకున్న మాదిరి ప్రిథ్వీరాజ్ తన కార్యాలయానికి చిన్నారిని, ఆమె తల్లిదండ్రులను ఆహ్వానించారు. వారిని అభినందించి, శాలువాలతో సత్కరించారు. అరవింద భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# మంత్రి దామోదర రాజనర్సింహ ను కలిసిన ఆందోల్ కృష్ణ



చౌటకుర్,జనవరి 11 వాస్తవ తెలంగాణ న్యూస్: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను చౌటకూర్ మండల్ చక్రియల గ్రామ మాజీ సర్పంచ్ రాష్ట్ర సర్పంచుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కాంగ్రెస్ నేత ఆందోల్ కృష్ణ శనివారం బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస ప్రాంగణంలో మంత్రి దామోదర రాజనర్సింహ ను కలసి పుష్పగుచ్చం అందజేసి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు చక్రియాల గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ ను ఆందోల్ కృష్ణ కోరారు శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం వరకు సిమెంట్ రోడ్డు ఏర్పాటుకు ఇప్పటికే 20 లక్షలు నిధులను మంజూరు చేయడంతో పనులు కూడా పూర్తయ్యాయి అని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు ఇటీవల శ్రీ లక్ష్మి పద్మనాభ స్వామి ఆలయ నూతన పాలకవర్గం ఏర్పాటు చేయడం పట్ల మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు ఆలయ సందర్శనకు రావాలని మంత్రి దామోదర రాజనర్సింహ కు ఆందోల్ కృష్ణ విజ్ఞప్తి చేశారు.

# సీజన్ 5 క్రికెట్ పోటీలు ప్రారంభం

**- వారం రోజుల పాటు 200 మంది క్రీడాకారులు హాజరు**



చౌటకూర్,జనవరి 11. వాస్తవ తెలంగాణ న్యూస్: చౌటకూర్ మండలం బద్రి గూడెం గ్రామం లో సుల్తాన్పూర్ ప్రీమియర్ లీగ్ ఎస్ పి ఎల్ సీజన్ 5 క్రికెట్ క్రీడోత్సవాలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి వారం రోజుల పాటు కొనసాగనున్న ఈ క్రికెట్ క్రీడోత్సవాలను పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్ బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్లోళ్ల విజయ భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులు గా హాజరై ప్రారంభించారు సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ యువనేత విభాగం మండల అధ్యక్షుడు బండ్ల విట్టల్ రెడ్డి పట్లోళ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని సుల్తాన్పూర్ ప్రీమియర్ లీగ్ ఎస్ పి ఎల్ పేరుతో ప్రతి ఏటా క్రికెట్ క్రీడోత్సవాలను నిర్వహిస్తుంటారు ఎప్పటిలాగానే ఈసారి కూడా సీజన్ 5 పోటీలను నిర్వహించేందుకు ముందుకు వచ్చారు కోర్పోల్, సుల్తాన్పూర్, సరాపల్లి బద్రి గూడెం ఉప్పరిగూడెం షేరి రామ్ రెడ్డి గూడెం గ్రామాల యువకులు మాత్రమే ఈ క్రికెట్ క్రీడల్లో పాల్గొంటారు వారం రోజులపాటు జరుగుతాయి

# వడ్డే ఓబన్న పోరాటం మరువలేనిది: నీలం మధు ముదిరాజ్..

**- ఘనంగా వడ్డే ఓబన్న జయంతి..**

**- ఓబన్న చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించిన నీలం..**



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన వడ్డే ఓబన్న సేవలు మరువలేనివని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు వడ్డే ఓబన్న 218 వ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్ లోని నీలం మధు క్యాంపు కార్యాలయంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బాల్య మిత్రుడిగా ముఖ్య అనుచరుడిగా, సేనాధిపతిగా చిన్న, సన్నకారు రైతులను వేధిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వం పై తిరుగుబావుట ఎగురవేసిన మహనీయుడు వడ్డే ఓబన్న అన్నారు.నేటి తరం ఆ మహానియుడిని ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలన్నారు,ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంజలి దస్తగిరి,బీరాంగూడ కృష్ణ,వలేపు వెంకటేశ్, పిట్ల లక్ష్మణ్, రాజ్ కుమార్,శ్రీను, అభిరామ్,ఈశ్వర్, గోపాల్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# అమీన్పూర్ లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్




అమీన్పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో కోటి రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. 8 లక్షల రూపాయల నిధులతో రెండు అంగన్వాడీ కేంద్రాలను రెనోవేట్ చేసిన కోకో కోల సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ మిర్చి ధరలు.



రెండేళ్ల క్రితం ఓరుగల్లు మిర్చి చరిత్ర ఖండంతరాలు దాటింది. పసిడి ధరలు క్రాస్ చేసి రికార్డు స్థాయి ధరలు పలకడంతో మిర్చి రైతులు పండగ చేసుకున్నారు. అది గతం.. ఇప్పుడు సీన్ మారింది.. ఎర్ర బంగారం రైతులు తెల్లబోతున్నారు.. అమాంతం తగ్గిన మిర్చి ధరలను చూసి దిగులు చెందుతున్నారు. ఓరుగల్లు మిర్చి అంటేనే సంథింగ్ స్పెషల్.. మిర్చి సాగులో రైతులు పోటీపడుతున్నారు.. కానీ పంట చేతికి వచ్చే సమయానికి అన్నదాతకు మాత్రం ఊహించని షాక్ తగిలింది.. మిర్చి ధరలు ఒక్కసారిగా నేల చూపులు చూస్తున్నాయి.. ధరలు డమాల్ అనడంతో రైతులు దిగులుతో తలలు పట్టుకున్నారు.ఉత్తర తెలంగాణ లోని పలు జిల్లాల నుండి వరంగల్ లోని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు మిర్చి అమ్మకానికి తరలిస్తుంటారు.. ఆసియా ఖండంలోనే ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ అతిపెద్ద మిర్చి యార్డ్‌గా ప్రత్యేక గుర్తింపు ఉంది.. ఇక్కడికి దేశ విదేశీ వ్యాపారులు కూడా వచ్చి మిర్చి కొనుగోలు చేస్తుంటారు.. వ్యాపారుల మధ్య పోటీ నెలకొన్న సమయంలో మిర్చి ధరలకు అమాంతర రెక్కలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఒక్కసారిగా మిర్చి ధరలు తగ్గిపోవడంతో రైతుల ఆందోళన చెందుతున్నారు ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1లక్ష 70 వేల ఎకరాలకు పైగా మిర్చి సాగు జరుగుతుంది.. గత రెండేళ్లలో మిర్చి పంటకు ఆశించిన స్థాయిలో ధర లభించాయి.. 2022 సంవత్సరంలో ఓరుగల్లు మిర్చి ధర ప్రపంచ రికార్డు సృష్టించింది.. చపాట మిర్చి ధర ఏకంగా క్వింటాకు 96 వేల రూపాయలు ధరలు పలికి వరల్డ్ రికార్డు సృష్టించింది.మిర్చి సాగు, ఎగుమతుల్లో వరంగల్ మిర్చి రైతులకు ప్రత్యేకత ఉంది.. ఓరుగల్లు మిర్చి యమా ఘాటు గురు అంటుంటారు.. ఎలాంటి మిర్చికి ఇప్పుడు కనీస గిట్టుబాటు ధరలు లభించక రైతులు దిగులుతో తలలు పట్టుకుంటున్నారు.గత ఏడాది క్వింటా 24 వేల రూపాయల వరకు పలికిన తేజా రకం మిర్చికి ఇప్పుడు 15 వేలకు మించి ధర పలకడం లేదు.. 341 రకం మిర్చి ధర కూడా ఇదేవిధంగా నేల చూపులు చూస్తుంది.. క్వింటా 15,100 రూపాయలు మించి పలకడం లేదు దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు మిర్చి ధర లేకపోవడంతో కోల్డ్ స్టోరేజ్ లు నిండుకున్నాయి.. ఇప్పటికే కోల్డ్ స్టోరేజీలు మొత్తం నిండుకొని ఉన్నాయి.. ఎనిమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు చుట్టూ ఉన్న 25 కోల్డ్ స్టోరేజీలో గత ఏడాది నుండి రైతులు మిర్చి స్టోరేజ్ చేసుకున్నారు.. మంచి మద్దతు ధర లబిస్తే మిర్చి అమ్ముకుందామని ఎదురు చూస్తున్నారు.. కానీ సరైన ధర రాకపోవడంతో కోల్డ్ స్టోరేజ్ లోనే మిర్చి మగ్గుతుంది.. ఈ ఏడాది మాత్రం రైతులకు ఎర్ర బంగారం ధర కంట్లో కారం కొట్టినట్లే అయింది. అయితే అంతర్జాతీయ మార్కెట్లో మిర్చి కి డిమాండ్ తగ్గడమే ఈ దుస్థితికి కారణమని మార్కెటింగ్ అధికారులు అంటున్నారు.. పైగా ఇక్కడినుండే విదేశాలకు ఎగుమతి అయ్యే మిర్చిలో పెస్టిసైడ్స్ ఎక్కువగా వాడుతున్నారనే కారణంతో అక్కడి వ్యాపారాలు తిరస్కరిస్తున్నారని, అందువల్ల ధరలు తగ్గుతున్నాయని వ్యాపారులు, అధికారులు అంటున్నారు. మొత్తం మీద ఎర్రబంగారం రైతులకు ఈ ఏడాది గడ్డు కాలం తప్పేలా లేదు..

# హైదరాబాద్ - విజయవాడ హైవేపై హెవీ ట్రాఫిక్

ఒకవైపు సంక్రాంతి పండగ.. మరోవైపు శని, ఆదివారాలు కలిసిరావడంతో లక్షల మంది జనం.. సొంతూర్లకు క్యూకట్టారు. దాంతో, హైదరాబాద్ రోడ్లు స్తంభించిపోయాయ్. నగరం నలుమూలలా ఎటుచూసినా రద్దీనే కనిపిస్తోంది. రహదారులే కాదు.. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వేస్టేషన్లతో పాటు ఎంజీబీఎస్, జేబీఎస్‌లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయ్.మెయిన్‌గా, హైదరాబాద్ విజయవాడ హైవేపై ఫుల్ రష్ ఏర్పడింది. పంతంగి, కొర్లపహాడ్ టోల్ గేట్ల దగ్గర కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. దాంతో, ట్రాఫిక్ నెమ్మదిగా కదులుతోంది. హైదరాబాద్-విజయవాడ హైవే.. హెవీ ట్రాఫిక్‌తో నిండిపోయింది. వేలాది వాహనాలు ఒక్కసారిగా రోడ్డెక్కడంతో.. ట్రాఫిక్ వెరీవెరీ స్లోగా కదులుతోంది. జిల్లాలకు వెళ్లే రహదారులపైనా భారీ రద్దీ నెలకొంది. టోల్ గేట్ల దగ్గర వెహికల్స్ జామ్ అవుతున్నాయి.హైదరాబాద్, విజయవాడ హైవేపై ఫుల్ రష్ ఏర్పడింది. పంతంగి, కొర్లపహాడ్ టోల్ గేట్ల దగ్గర కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. దీంతో వాహనాల రద్దీ నివారించేందుకు పోలీసులు, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా చర్యలు చేపట్టింది. రహదారులే కాదు.. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వేస్టేషన్లతో పాటు ఎంజీబీఎస్, జేబీఎస్‌లు రద్దీగా మారాయి. సంక్రాంతి ప్రయాణికుల రద్దీతో హైదరాబాద్‌లో ప్రధాన రహదారులు కిటకిటలాడుతున్నాయ్. మరోవైపు, సంక్రాంతి రద్దీని క్యాష్ చేసుకుంటున్నాయ్ ప్రైవేట్ ట్రావెల్స్. డబుల్ ట్రిపుల్ ఛార్జీలు వసూలుచేస్తూ ప్రయాణీకులకు చుక్కలు చూపిస్తాయి. వెయ్యి రూపాయలు ఉండే టికెట్ ధర రెండింతలు మూడింతలు పెంచేసి వసూలు చేస్తున్నారు.

# అయోధ్య రామయ్య వార్షికోత్సవ ర్యాలీ

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి**



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: అయోధ్యలో రామ మందిరంలో బాల రాముడిని ప్రతిష్టించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మొదటి వార్షికోత్సవ వేడుకల'ను బొల్లారం మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయం నుంచి గాంధీ నగర్ రామ మందిరం వరకు పెద్ద ఎత్తున హిందూ ధర్మ ప్రచార సమితి సభ్యులు, యువకులు కాషాయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ర్యాలీలో జై శ్రీరామ్ నినాదాలతో వీధులన్నీ దద్దరిల్లాయి. ర్యాలీ అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ... అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట జరిగి తొలి వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న శుభ సందర్భంగా మున్సిపల్ ప్రజలకు, హిందువులకు శుభాకాంక్షలు తెలిపారు. రామ నామంతో సమస్త ప్రజలంతా సుఖ:సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంపత్ రెడ్డి గారు, దిననాథ్ గారు, రాజారామ్ గారు, శ్రీమన్నారాయణ గారు, నరేందర్ గారు, రవితేజ గారు, రోహిత్ గారు, మా అంభి మహిళా సేవా సమితి సభ్యులు, ఆటో యూనియన్ నాయకులు, యువకులు, ధర్మ ప్రచార సమితి సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఈత సరదా ఐదుగురి యువకుల ప్రాణం తీసింది



వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా: జనవరి 11 పండుగ వేళ సిద్దిపేట జిల్లా లో ఈరోజు మధ్యాహ్నం తీవ్ర విషాదం చోటు చేసుకుంది. జిల్లాలోని మర్కుర్ మండలం కొండపోచమ్మసాగర్ డ్యాంలో పడి ఐదుగురు యువకులు మృతి చెందారు. హైదరాబాద్?కు చెందిన ఏడుగురు యువకులు డ్యాంలో ఈతకు వెళ్లారు. ప్రమాదవశాత్తు వీరిలో ఐదుగురు నీటిలో మునిగి చనిపోయారు. ఇద్దరు యువకులు ప్రాణాలతో బయట పడ్డారు. మృతులను ధనుష్(20), లక్కీ (17), దినేష్(17), తాయిలు(20), జతిన్(17) గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాలను వెలికి తీశారు. నీటి లోతును అంచనా వేయలేక పోవడంతో వారం తా మునిగి చనిపోయినట్లు భావిస్తున్నారు. మృతి చెందిన ధనుష్, లోహిత్ ఇద్దరూ సొంత అన్నదమ్ములు. ప్రమాదం లో మృగంక్ (17), ఎండీ ఇబ్రహీం (17) మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. ఐదుగురి మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరంతా ముషీరాబాద్?, కవాడిగూడ, ఖైరతాబాద్, రాంనగర్?లో ఉంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం కొండపోచమ్మ ప్రాజెక్టులో ఐదుగురు యువకుల మృతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు దగ్గరుండి పరిస్థితిని పర్యవేక్షించాలని, తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# త్వరలో కొత్త బీర్ బ్రాండ్లు..!



ఆరు గ్యారంటీల సంగతేమో గాని.. ఎన్నికల్లో ఇవ్వని ఏడో గ్యారంటీ తెలంగాణ సర్కార్‌ని ఇరకాటంలో పడేసింది. జనాభాలో అత్యధిక శాతం ఉన్న సోకాల్డ్ ట్యాక్స్ పేయర్స్‌ని ఫిదా చెయ్యడం కోసం నానా తంటాలు పడుతోంది. మందుబాబుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని.. బీర్ల ధరల పెంపును వాయిదా వేసుకుంటూ వస్తోంది. మీకోసం ఎందాకైనా అంటూ బడాబడా లిక్కర్ కంపెనీలతోనే జగడానికి సిద్ధమవుతోంది.బార్, వైన్స్ షాపుల్లో బీరు సీసాలకు కరవు కాలం రాబోతోంది. ఒక్క బీరు దొరికినా చాలు అనుకుంటూ గంటలకొద్దీ క్యూలైన్లలో నిలబడ్డా ఉస్సూరుమంటూ వెనక్కి రావాల్సిందే. రాష్ట్రంలో అతిపెద్ద బీర్ల తయారీ సంస్థ యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ 'నో మోర్ బీర్' అంటూ చెయ్యడ్డం పెట్టేసింది. స్టాకు ఉన్నా.. సరఫరా చేసేది లేదని మొరాయించింది. ఈ మేరకు తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ - ఓపెన్ లెటర్ రాసుకుంది. ఆరేళ్ల నుంచి ధరలు పెంచరు.. పెండింగ్‌లో ఉన్న బకాయిలూ చెల్లించరు.. అంటూ ప్రభుత్వం మీద యుద్ధమే ప్రకటించింది. ఫలితం.. కింగ్‌ఫిషర్ సహా ఏడు బ్రాండ్ల బీర్లు బైటికి రాక గోడౌన్లలోనే ఇరుక్కుపోయాయి. తెలంగాణలో బీర్ల విక్రయాలు బందయ్యే ప్రమాదం పొంచి ఉన్నందున ఉ లిక్కిపడింది తెలంగాణ సర్కార్. కానీ.. కింకర్తవ్యం ఏమిటన్నదే అంతుబట్టకుండా ఉంది. మద్యం ధరల పెంపు మీద రిటైర్డ్ జడ్జ్‌తో కమిటీ వేసి.. సిఫార్సుల కోసం వెయిటింగ్‌లో ఉంది తెలంగాణ సర్కార్. ఆ కమిటీ నివేదిక ఇచ్చేదాకా లిక్కర్ తారిఫ్ జోలికి వెళ్లే ఛాన్సే లేదంటోంది అబ్కారీ శాఖ. దీంతో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారు. మంత్రులు భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావులతో కలిసి అబ్కారీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలో మద్యం సరఫరా చేసేందుకు ముందుకు వచ్చే కంపెనీలను ఎంపిక చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్సైజ్ అధికారులకు సూచించారు. ఇందుకోసం పారదర్శక విధానం పాటించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే టీజీబీసీఎల్ కు సరఫరా చేస్తున్న కంపెనీలు కొత్త బ్రాండ్లు సరఫరా చేసేందుకు సులభతర వాణిజ్య విధానం అనుసరించాలని చెప్పారు. కొత్త కంపెనీలను అనుమతించే విషయంలో కట్టుదిట్టం గా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. కొత్త కంపెనీల నుంచి అప్లికేషన్లకు తీసుకునేందుకు నోటిఫికేషన్ జారీ చేసి, కనీసం నెల రోజులు నిర్ణీత గడువు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆ కంపెనీలు తమ బ్రాండ్ల పేర్లతో దరఖాస్తు చేసుకోవాలని, ఆ కంపెనీల నాణ్యత ప్రమాణాలు, సరఫరా సామర్థ్యం పరిశీలించి పారదర్శకంగా ఈ ఎంపిక ప్రక్రియ చేపట్టాలని చెప్పారు. ఇటీవల యునైటెడ్ బేవరేజస్ కంపెనీ బీర్ల రేట్లను 33.1 శాతం పెంచాలని ఒత్తిడి చేసిందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలోనే కంపెనీల ఒత్తిడి కి తలొగ్గేది లేదని, పొరుగున ఉన్న ఏపీ, మహారాష్ట్ర తో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న బీర్ల ధరలను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. అంతేకాకుండా హైకోర్ట్ రిటైర్డ్ జడ్జి నేతృత్వంలోని ధరల నిర్ణయ కమిటీ (ప్రైస్ ఫిక్సేషన్ కమిటీ) నివేదిక ఆధారంగా ధరల పెంపుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. అలాగే, గత ఏడాదిగా ఎక్సైజ్ శాఖ కు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు క్రమంగా క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ అధికారుల ను ఆదేశించారు.

# తెలంగాణలో ఎప్పుడూ లేని విష సంస్కృతిని రేవంత్ రెడ్డి తీసుకొస్తున్నారు

తెలంగాణలో ఎప్పుడూ లేని విషసంస్కృతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువస్తున్నారని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి ఘటనపై తీవ్రంగా మండిపడ్డారు. బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేసిన తీరును తాము ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు ఆస్కారం లేదన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉందని, ఈ కాలంలో తాము దాడులకు పాల్పడి ఉంటే ఒక్క కాంగ్రెస్ కార్యాలయమైనా మిగిలి ఉండేదా? అని ప్రశ్నించారు. గతంలో హరీశ్ రావు రుణమాఫీ గురించి మాట్లాడితే... సిద్దిపేటలో ఎమ్మెల్యే కార్యాలయంపై దాడి చేయించారని, మూసీ బాధితులకు కేటీఆర్ అండగా నిలబడినందుకు రాంనగర్ వద్ద కేటీఆర్ వాహనంపై దాడి చేయించారని, పాడి కౌశిక్ రెడ్డి ప్రజల తరఫున పోరాడుతున్నందున ఆయన ఇంటిపై దాడి చేయించారని ఆరోపించారు. ఖమ్మంలో వరదలు వచ్చినప్పుడు హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి సహా సీనియర్ నేతలు ఖమ్మం పట్టణానికి వెళ్లినప్పుడు వారిపై కూడా దాడి జరిగిందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ఇలాంటి దాడుల సంస్కృతి పెరుగుతోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇలాంటి దాడులు మేం చేసి ఉంటే కాంగ్రెస్ కార్యాలయాలు ఉండేవా? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ మొహబ్బత్ కీ దుకాణ్ అని మాట్లాడుతున్నారని, కానీ తెలంగాణలో మాత్రం కార్యాలయాలపై దాడులు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల పైనే కాదు... మొన్న హైదరాబాద్‌లో బీజేపీ కార్యాలయంపై కూడా దాడి జరిగిందని విమర్శించారు. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఇప్పటికైనా చొరవ తీసుకొని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ప్రజల కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తున్న కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మీద పోలీసులు ఇష్టారీతిన కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. మరి బీఆర్ఎస్ కార్యాలయాలపై దాడి జరిగితే కాంగ్రెస్ కార్యకర్తలపై కేసు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. పోలీసులు దగ్గరుండి కార్యాలయంపై దాడి చేయించినట్లుగా కనిపిస్తోందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో మున్ముందు బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాబట్టి అధికారులు ఈ విషయాన్ని గుర్తుంచుకొని పారదర్శకంగా పని చేయాలని సూచించారు. ఇలాంటి దాడులు జరగకుండా పీసీసీ చీఫ్ చర్యలు చేపట్టాలని లేదంటే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. ప్రజలు తిరగబడే పరిస్థితి వస్తే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం ఏమీ చేయలేదన్నారు. పరిస్థితులు చేజారకముందే పీసీసీ చర్యలు తీసుకోవాలన్నారు. దాడులకు బదులు మీరు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలన్నారు.

# రూ.6,700 కోట్ల బకాయిల విడుదలకు సీఎం ఆమోదం

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ వర్గాలకు గుడ్ న్యూస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. విద్యార్థులు, పోలీసులు, ఉద్యోగులు, చిరు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులు జరపాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. చంద్రబాబు సంక్రాంతి నేపథ్యంలో నేడు అత్యవసరంగా ఆర్థిక శాఖ సమీక్ష నిర్వహించారు. ఈ కీలక సమావేశం కోసం రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ హుటాహుటిన అనంతపురం నుంచి విజయవాడకు చేరుకున్నారు. పెండింగ్ బిల్లుల స్టేటస్ ను మంత్రి పయ్యావుల సీఎం చంద్రబాబుకు వివరించారు. ఉన్న నిధులను బిల్లుల రూపంలో చెల్లించేస్తే... ఇబ్బందులు వస్తాయని అధికారులు చెప్పారని, అయినప్పటికీ చంద్రబాబు బకాయిలు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నారని, మొత్తంగా రూ. 6700 కోట్ల విడుదలకు ఆదేశించారని పయ్యావుల వెల్లడించారు. "వివిధ వర్గాలకు చెల్లించాల్సిన రూ. 6,700కోట్ల రూపాయల నిధుల విడుదలకు సీఎం ఆమోదం తెలిపారు. సంక్రాంతి కానుకగా విద్యార్థులు, పోలీసులు, ఉద్యోగులు, చిరు కాంట్రాక్టర్లకు ఈ మొత్తం బకాయిలు చెల్లిస్తున్నాం. ఉద్యోగులకు జీపీఎఫ్ కింద రూ.519 కోట్లు, పోలీసులకు సరెండర్ లీవ్ బకాయిల్లో ఒక ఇన్ స్టాల్ మెంట్ కింద రూ. 214 కోట్లు, సీపీఎస్ కు సంబంధించిన రూ. 300 కోట్లు, టీడీఎస్ కింద రూ. 265 కోట్లు చెల్లిస్తున్నాం. ఉద్యోగులకు మొత్తంగా రూ. 1,300 కోట్లు విడుదల చేస్తున్నాం. ఆరున్నర లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.788 కోట్లు విడుదల చేస్తున్నాం. చిరు కాంట్రాక్టర్లు రూ. 10 లక్షల లోపు బిల్లులు ఉన్న 26 వేల మందికి లబ్ది చేకూరేలా రూ.586 కోట్లు విడుదల చేస్తున్నాం. అమరావతి రైతులకు కౌలు బకాయిలు రూ. 241 కోట్లు చెల్లిస్తున్నాం. చిరు వ్యాపారులు 6 వేల మందికి లబ్ధి చేకూరేలా రూ. 100 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు రూ. 500 కోట్లు, విద్యుత్ శాఖకు రూ. 500 కోట్లు విడుదల చేస్తున్నాం. జగన్ చేసిన రూ. 10 లక్షల కోట్ల అప్పును తీర్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేలా సీఎం ఆలోచనలు ఉన్నాయి. ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ నడవాల్సిన వ్యవస్థ ఎక్కడా ఆగకుండా జాగ్రత్త పడుతున్నాం. పడిపోయిన రాష్ట్రాన్ని పరుగులు పెట్టించే దిశగా సీఎం పని చేస్తున్నారు" అని పయ్యావుల వివరించారు.

## బీర్ల ధర పెంపు కోసం యూబీఎల్ ఒత్తిడి

బీరు ధరను 33.1 శాతం పెంచాలని యూబీఎల్ కంపెనీ ఒత్తిడి చేసిన అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈరోజు ఆయన ఎక్సైజ్ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యూబీఎల్ బీర్ల ధరల పెంపు కోసం ఒత్తిడి చేసిందంటూ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతర రాష్ట్రాలలో బీర్ల ధరలను పరిశీలించాలన్నారు. రిటైర్డ్ జడ్జి నేతృత్వంలోని కమిటీ నివేదిక మేరకు మాత్రమే ధరల పెంపుపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ఏడాదిగా ఎక్సైజ్ శాఖకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నట్లు చెప్పారు. గత బీఆర్ఎస్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. మద్యం సరఫరా కంపెనీల ఎంపికలో పారదర్శకత విధానం పాటించాలని సూచించారు. కొత్త బ్రాండ్ల సరఫరాకు సులభతర వాణిజ్య విధానాన్ని అనుసరించాలన్నారు. రాష్ట్రంలోకి కొత్త కంపెనీలను అనుమతించే క్రమంలో నిబంధనలు పాటించాలని సూచించారు. కొత్త కంపెనీల నుంచి దరఖాస్తుల స్వీకరణకు నోటిఫికేషన్ ఇవ్వాలని, నెల రోజుల సమయం ఇచ్చి బ్రాండ్ల పేరుతో దరఖాస్తులు స్వీకరించాలన్నారు.

## విద్యార్థులకు తీపి కబురు అందించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

ఏపీలో వివిధ వర్గాలకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నేడు నిర్ణయం ప్రకటించిన సంగతి తెలిసిందే. మొత్తం రూ. 6,700 కోట్ల బకాయిలు విడుదల చేస్తున్నట్టు చంద్రబాబు పేర్కొన్నారు. విద్యార్థుల కూడా బకాయిలు చెల్లిస్తున్నామని తెలిపారు. దీనిపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. కంస మామ మోసం చేసి పోతే మన చంద్రన్న న్యాయం చేస్తున్నారని కొనియాడారు. "జగన్ రెడ్డి గారు ఫీజు బకాయిలు పెట్టి లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడారు. తాను పెట్టిన బకాయిలు ప్రజా ప్రభుత్వం తీర్చాలని రోడ్డెక్కిన ఘనత కూడా ఆయనకే దక్కింది. గత పాలకులు చేసిన పాపాలకు విద్యార్థులు బలి కాకూడదని నేను విద్యా శాఖా మంత్రి అయిన వెంటనే కాలేజీ యాజమాన్యాలతో చర్చలు జరిపి సర్టిఫికెట్లు ఇచ్చే ఏర్పాట్లు చేశాం. దశల వారీగా ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తాం అని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఈ రోజు రూ. 788 కోట్లు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నాం. పండుగ వేళ విద్యార్థులకు తీపి కబురు అందించిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి కృతజ్ఞతలు. ఏపీకి ఇది సంక్రాంతి కానుక" అని లోకేశ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉత్తర ప్రదేశ్ కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో కూలిన పైకప్పు

ఉత్తర ప్రదేశ్‌లోని కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో ప్రమాదం జరిగింది. రైల్వే స్టేషన్‌లో నిర్మాణంలో ఉన్న పైకప్పు ప్రమాదవశాత్తు కూలిపోయింది. దీంతో పలువురు కార్మికులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. విషయం తెలియగానే ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. కూలిన పైకప్పు కింద దాదాపు 20 మంది ఉండవచ్చని భావిస్తున్నారు. పోలీసులు, రైల్వే సిబ్బంది ఆరుగురిని కాపాడారు. వారికి గాయాలు కావడంతో సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. శిథిలాల కింద ఉన్న మిగిలిన వారిని తీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో ఆధునికీకరణ పనుల్లో భాగంగా పలు నిర్మాణాలు చేపట్టారు. ఈ క్రమంలో ఈరోజు మధ్యాహ్నం రెండంతస్తుల నిర్మాణంలో పైకప్పు కూలిపోయింది. ఈ ప్రమాదంపై ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. క్షతగాత్రులకు తక్షణమే మెరుగైన వైద్య సాయం అందించాలన్నారు.

## మట్టపల్లి క్షేత్రంలో కుడార్త్రై ఉత్సవము



సూర్యాపేట జిల్లా 11.01.2025 మట్టపల్లి మహాక్షేత్రములో ధనుర్మాసము సందర్భముగా శ్రీ గోదాదేవి అమ్మవారికి మాసము మొత్తము తిరుప్పావై సేవా కాలము ప్రత్యేక పూజలు నిర్వహించబడుచున్నవి. ఈ కార్యక్రమములో భాగముగా తేది: 11-01-2025 శనివారము ఉదయం గం?11-00లకు కె. బదరీనారాయణాచార్యులు, నరసింహాచార్యులు అర్చకుల వారిచే కుడార్త్రై ఉత్సవము అత్యంత వైభవముగా నిర్వహించబడినది. తదనంతరం కుడార్త్రై ప్రసాదము భక్తులకు వితరణ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో దేవస్థాన అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్ కుమార్ కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్, దేవాలయ అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## రోహిత్ ముంగిట అరుదైన రికార్డు

వన్డేల్లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మరో అరుదైన రికార్డు ముంగిట ఉన్నాడు. హిట్‌మ్యాన్ మరో 134 రన్స్ చేస్తే... అత్యంత వేగంగా 11 వేల పరుగులు పూర్తి చేసిన రెండో బ్యాటర్‌గా నిలవనున్నాడు. ప్రస్తుతం ఈ జాబితాలో విరాట్ కోహ్లీ (222 ఇన్నింగ్స్) టాప్‌లో ఉండగా... సచిన్ టెండూల్కర్ (276 ఇన్నింగ్స్), రికీ పాంటింగ్ (286 ఇన్నింగ్స్), సౌరవ్ గంగూలీ (288 ఇన్నింగ్స్), జాక్ కలిస్ (293 ఇన్నింగ్స్) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇక రోహిత్ ఇప్పటివరకు 257 ఇన్నింగ్స్‌లలో 10,866 పరుగులు చేశాడు. మరో 19 ఇన్నింగ్స్‌ల లోపే 134 రన్స్ చేసి, ఈ మైలురాయిని చేరుకుంటే మాస్టర్ బ్లాస్టర్ సచిన్‌ను వెనక్కి నెట్టి రెండో స్థానంలో నిలుస్తాడు. కాగా, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత్ వన్డే ఫార్మాట్‌లో ఆడనుంది. ఆసక్తికరంగా విరాట్ తన 11వేల పరుగుల మైలురాయిని టీమిండియా కెప్టెన్‌గా ఉన్న సమయంలోనే పూర్తి చేశాడు. ప్రస్తుతం వన్డే జట్టుకు నాయకత్వం వహిస్తూ రోహిత్ కూడా ఈ ఫీట్‌ను సాధించే అవకాశం ఉంది. ఇక 2007లో రోహిత్ వన్డే ఫార్మాట్‌లో అరంగేట్రం చేశాడు. కానీ, హిట్‌మ్యాన్ ఆ తర్వాత 6 సంవత్సరాలు జట్టులో స్థిరమైన చోటు సంపాదించలేకపోయాడు.




# తెలంగాణ పదేళ్లు ప్రశాంతంగా ఉంది



పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో అరాచకాలకు చిరునామాగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి ఘటనపై కేటీఆర్ స్పందించారు. ఈ ఘటనను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని... అక్కడ్నించి ఆ పార్టీ నేతలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. భువనగిరి కార్యాలయంపై దాడి ఘటన అత్యంత హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలపై, నాయకులపై, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యాలయంపై దాడులు చేసిన వారితో పాటు వారి వెనుక ఉన్న నేతలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

# వివిధ వర్గాలకు చెల్లించాల్సిన రూ.6,700 కోట్లు విడుదలకు సీఎం ఆమోదం

### సంక్రాంతి పండుగ కానుకగా బకాయిలు చెల్లిస్తున్నాం



ఆర్థిక శాఖ సంబంధిత అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఉండవల్లి నివాసంలో జరిగింది. విద్యార్థులు, పోలీసులు, ఉద్యోగులు, చిన్న కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు – ఉద్యోగులకు జీపీఎఫ్ పెండింగ్ బిల్లులు రూ.519 కోట్లు చెల్లింపు – పోలీసులకు సరెండర్ లీవ్ బకాయిలు రూ.214 కోట్లు చెల్లింపు – సీపీఎస్‌కు సంబంధించిన రూ.300 కోట్లు చెల్లిస్తున్నాం – టీడీఎస్ కింద పెండింగ్ బిల్లులు రూ.265 కోట్లు చెల్లిస్తున్నాం – ఉద్యోగులకు మొత్తం రూ.1,300 కోట్లు విడుదల చేస్తున్నాం – విద్యార్థుల ఫీజురీయింబర్స్ బకాయిలు రూ.788 కోట్లు ఇస్తున్నాం – చిన్న కాంట్రాక్టర్ల బిల్లులు రూ.586 కోట్లు విడుదల చేస్తున్నాం – రూ.10 లక్షల్లోపు బిల్లులున్న 26 వేల మంది కాంట్రాక్టర్లకు లబ్ధి – అమరావతి రైతుల కౌలు బకాయిలు రూ.241 కోట్లు చెల్లిస్తున్నాం – 6 వేల మంది చిరువ్యాపారులకు రూ.వంద కోట్లు విడుదల – ఎన్టీఆర్ వైద్యసేవకు రూ.500 కోట్లు విడుదల చేస్తున్నాం – విద్యుత్‌శాఖకు రూ.500 కోట్లు విడుదల చేస్తున్నాం – ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ ముందుకెళ్తున్నాం : మంత్రి పయ్యావుల కేశవ్‌అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నుంచి విశాఖకు నాలుగు రెట్లు పెరిగిన విమాన ఛార్జీ!



- ప్రజలంతా సొంతూళ్లకు వెళుతుండటంతో కిక్కిరిసిపోతున్న బస్సులు, రైళ్లు
- ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరిస్తున్న ప్రయాణికులు
- ఈ క్రమంలో విమాన టికెట్లకు భారీగా డిమాండ్
- శని, ఆదివారం నాడు హైదరాబాద్ నుంచి విశాఖకు విమాన టికెట్ ధర రూ. 17,500
- సాధారణ రోజుల్లో హైదరాబాద్ నుంచి విశాఖకు రూ. 3,400 నుంచి రూ. 4,000

పండగపూట సొంతూరికి వెళ్లాలనుకునే వారికి ప్రయాణ కష్టాలు తప్పడం లేదు. ప్రజలంతా పెద్ద ఎత్తున్న సొంతూళ్లకు క్యూకడుతుండటంతో బస్సులు, రైళ్లు కిక్కిరిసిపోతున్నాయి. ప్రత్యేక బస్సులు, రైళ్లు ఏర్పాటు చేస్తున్నా అవి కూడా నిమిషాల వ్యవధిలోనే నిండిపోతున్నాయి. దాంతో ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరిస్తున్నారు. ఈ క్రమంలో విమాన టికెట్లకు భారీగా డిమాండ్ ఏర్పడి, ఛార్జీలు ఆకాశాన్నంటుతున్నాయి. హైదరాబాద్, బెంగళూరు నుంచి విశాఖపట్నం వెళ్లేవారికి విమాన టికెట్ల ధరలు షాక్ ఇస్తున్నాయి. ఇవాళ, రేపు హైదరాబాద్ నుంచి విశాఖకు విమాన టికెట్ ధరలు రూ. 17,500కు పైగా ఉండటం గమనార్హం. ఇక బెంగళూరు నుంచి వైజాగ్‌కు వెళ్లాలంటే కనీసం రూ.12 వేలు పెట్టాల్సిందే. కాగా, సాధారణ రోజుల్లో హైదరాబాద్, బెంగళూరు నుంచి విశాఖకు కనీస ధర రూ. 3,400 నుంచి రూ. 4,000 ఉంటే... ఇప్పుడు అది మూడు నాలుగు రెట్లు పెరిగిపోయింది. ఇక చేసేదేమీలేక కొందరు సొంతూరికి వెళ్లాలనే తాపత్రయంలో వేలకు వేలు పెట్టుకుని మరీ ప్రయాణాలు చేస్తున్నారు.

# షమీ వచ్చేశాడు

ఇంగ్లండ్ తో టీ20 సిరీస్ జనవరి 22 నుంచి ఫ్రిబవరి 2 వరకు జరగనుంది. నేడు సమావేశమైన బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ ఈ సిరీస్ కోసం 15 మందితో కూడిన భారత జట్టును ఎంపిక చేసింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. అక్షర్ పటేల్ ను వైస్ కెప్టెన్ గా నియమించారు. ఇటీవల ఆస్ట్రేలియా టూర్ లో అదరగొట్టిన తెలుగుతేజం నితీశ్ కుమార్ రెడ్డి కూడా ఈ జట్టులో ఉన్నాడు.

**టీమిండియా...**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, మహ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్).

టీమిండియా-ఇంగ్లండ్ టీ20 సిరీస్ షెడ్యూల్
తొలి టీ20: జనవరి 22 (కోల్ కతా)
రెండో టీ20: జనవరి 25 (చెన్నై)
మూడో టీ20: జనవరి 28 (రాజ్ కోట్)
నాలుగో టీ20: జనవరి 31 (పుణే)
ఐదో టీ20: ఫిబ్రవరి 2 (ముంబయి)

## యూట్యూబ్ ప్రీమియంను ఉచితంగా అందిస్తున్న జియో

వాహనాలు విజయవాడ నగరం దాటాలంటే రెండు మూడు గంటలు పట్టేది. అయితే ఈసారి విజయవాడ వెస్ట్ బైపాస్ రోడ్డు అందుబాటులోకి రావడంతో నగరంలో ట్రాఫిక్ సమస్య తగ్గింది. గన్నవరం, ఏలూరు, రాజమహేంద్రవరం, విశాఖ వైపు వెళ్లే వాహనాలను విజయవాడ లోనికి రానీయకుండా పోలీసులు గొల్లపూడి వెస్ట్ బైపాస్ వద్ద మళ్లిస్తున్నారు. ఈ దారి చిన్నఅవుటుపల్లి వద్ద తిరిగి కలుస్తుంది. దీంతో ప్రయాణం కూడా 30 కిలోమీటర్ల మేర తగ్గుతోంది. అలాగే ట్రాఫిక్ జామ్ సమస్య తప్పింది.

## సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్



సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మూడు రోజుల పాటు కైట్ ఫెస్టివల్ జరగనుంది. ఈ మేరకు జనవరి 13 నుంచి 15 వరకు కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఫెస్టివల్ పోస్టర్‌ను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాలకు చెందినవారు ఈ ఫెస్టివల్‌లో పాల్గొంటారని, ఇండోనేషియా, శ్రీలంక, నేపాల్, స్కాట్‌లాండ్, మలేషియా, ఇటలీ, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ సహా మొత్తం 50 దేశాలకు చెందిన దాదాపు 150 మంది ఫ్లయర్స్ కైట్ ఫెస్టివల్‌లో పాల్గొంటారని తెలిపారు. కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ నిర్వహించే మూడ్రోజుల పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఇందులో ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఫెస్టివెల్ ఉంటుందన్నారు. మన సంస్కృతిలో భాగమే ఈ పండుగలన్నారు. గ్రామాల్లో కూడా సంస్కృతి, సంప్రదాయాలు పెంపొందించేలా పెద్ద ఎత్తున ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రాచీన కట్టడాలను, దేవాలయాలను పరిరక్షించాల్సి ఉందన్నారు. తెలంగాణ టూరిజం అందుకు తోడ్పాటును అందిస్తుందన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794